# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 21 ఫిబ్రవరి, 2026 | పేజీలు :08


## ప్రభుత్వవిప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బెజ్జరాపు శ్రీనివాస్



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** ఫిబ్రవరి 20కో రుట్ల పట్టణంలో జరిగిన ఓ వివాహ వేడుకకు ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులతో స్నేహ పూర్వకంగా మాట్లాడారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ బెజ్జరాపు శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా వేముల వాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ను కలిశారు. ఆయన వెంట ఇల్లెందుల రాజు,కంబ సురేష్,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఎంశ్రీ స్కూళ్లలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి

### ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో పీఎంశ్రీ కింద ఎంపిక అయిన స్కూళ్లలో మొదలు పెట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ కింద ఎంపిక అయిన విద్యాలయాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయంలో శుక్రవారం జిల్లా విద్యాధికారి, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారులతో ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పీఎంశ్రీ కింద జిల్లాలో మొత్తం 16 విద్యాలయాలు ఎంపిక అయ్యాయని, వాటిలో అదనపు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ లు, సైన్స్ ల్యాబ్ లు, లైబ్రరీలు, వర్షం నీరు ఇంకుడు గుంతలు ఇతర నిర్మాణాలు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. పీఎంశ్రీ కింద ఎంపికైన విద్యాలయాల్లో ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆయా స్కూళ్లలో పనులను జిల్లా విద్యాధికారి పరిశీలించాలని ఆదేశించారు. కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ సత్యనారాయణ రావు, ఏఈలు నాగరాజు, అశోక్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.



# మాజీ మంత్రి జీవన్ రెడ్డికి అస్వస్థత



### పరామర్శించిన సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల :** సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి శుక్రవారం సల్ప అస్వస్థతకు గురయ్యాడు. జగిత్యాల నియోజకవర్గంలో జీవన్ రెడ్డి గురువారం విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. రాత్రి సమయంలో ఫుడ్ పాయిజన్ కావడంతో స్థానిక వైద్యులు చికిత్స అందించారు. శుక్రవారం కుటుంబ సభ్యులు మెరుగైన వైద్య సేవల కోసం సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ధర్మపురి ఎమ్మెల్యే, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి జీవన్ రెడ్డిని పరామర్శించి వైద్యులను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. జీవన్ రెడ్డి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు. అనంతరం జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందని మెడికల్ చెకప్‌లో భాగంగా ఆసుపత్రికి తీసుకవెళ్లామని కార్యకర్తలు ఆందోళన చెందవద్దని కోరారు.

### సేవాలాల్ మహరాజ్ బోధనలు

# సమాజానికి మార్గదర్శకం: కలెక్టర్

**ప్రజాపక్షం/జగిత్యాల :** సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోదనలు సమాజానికి మార్గదర్శకమని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా గిరిజన శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లో సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. సమాజంలోని ప్రజలంతా తమ సంప్రాదాయాలు, సంస్కృతులను కాపాడుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. సేవాలాల్ ఆలోచనలు,బోధనలు గిరిజన జాతులకు అపరామైన స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులు గిరిజన వేషాదారణలో చేపట్టిన సాంస్కృతిక క్యాక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లా అదనపు కలెక్టర్ రాజ గౌడ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

**ప్రకృతి ఆరాధకులు బంజారా బిడ్డలు: ఎమ్మెల్యే**

ప్రకృతి ఆరాధకులు బంజారా బిడ్డలు అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బంజారా భవన్‌లో శుక్రవారం సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. జగిత్యాల నడిబొడ్డున బంజారా భవన్ కోసం రూ. 10కోట్ల స్థలాన్ని కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో బంజారా విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్ కోసం తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డీపీవో మదన్ మోహన్, సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, వైస్ చర్ పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా, మున్సిపల్ కమిషనర్ స్పందన, ఏడీఈ జవహార్ నాయక్, కౌన్సిలర్లు బోయిన్ పెల్లి ప్రశాంత్ రావు, అరవ లక్ష్మి , మమత రామృష్ణ, కూతురు శేఖర్, జిల్లా బంజారా అధ్యక్షుడు గోవింద రాజు, నాయకలు తిరుపతి నాయక్ నరేందర్ నాయక్ తదితరులు ఉన్నారు.



# ప్రతి రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**ప్రజాపక్షం/ముత్తారం:**ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న రైతులంతా రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అనూష అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు. ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో జరుగుతున్న రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించి ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అనూష మాట్లాడుతూ ప్రతి రైతు గుర్తింపుకార్డు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయించుకోవాలని తద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పెట్టుబడి సబ్సిడీపై వ్యవ సాయ యాంత్రీకరణ పరికరాలు ఎరువులు విత్తనాలు అన్ని రైతు గుర్తింపు కార్డు పొందిన వారికే అందించబడతాయని సూచించారు.వేసవిలో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను పరిశీలించి అధిక దిగుబడి సాధించడానికి మెలుకువలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారుల తో పాటు రైతులు,తదితరులు పాల్గొన్నారు.




## ప్రహారీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్

**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం ధర్మారం ప్రాథమిక పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ చింతిరెడ్డి పద్మ, ఉపసర్పంచ్ ఎల్కపల్లి (కనకం) నాగేశ్వరిలు శ్రీకారం చుట్టారు. పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేయడంతో ఈ మేరకు వార్డు సభ్యులతో కలిసి పనులను ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విధ్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు గతంలో అమ్మబడి కార్యక్రమంలో టాయిలెట్లు డ్రింకింగ్ వాటర్, ఫ్యాన్‌లు తదితర మౌలిక వసతులు కల్పించారు. పాఠశాలలో ప్రహారీ గోడ నిర్మించేందుకు నూతన పాలకవర్గం ఎన్నికయ్యాక ఇటీవల ప్రభుత్వం మళ్లీ నిధులు కేటాయించడంతో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీర ప్రతాప్, వార్డు మెంబర్ దేవునూరి రేణుక, శంకర్, మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో గంగుల రజిత రాజబుపు కూతురి వివాహం శుక్రవారం జరిపించగా స్పూర్తిభరత్ వివాహానికి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరుల ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో ముత్తారం మండల ఓబీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు పర్శ ఓదెలు,ఏఎంసి డైరెక్టర్ జాగరి సమ్మయ్య, వార్డు సభ్యులు దొమ్మటి రాజేందర్, అల్లం శేఖర్, మాట్లా రవీందర్, పందులు రాజుకుమార్, పెద్ది రాజసమ్మయ్య, గోసుకుల సదయ్య, పర్శ సాయిలు, మాయ రాములు, సంజీవ్, సంతోష్, ఓదెలు, కోట శ్రీను, అల్లం రామన్న, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డు అభివృద్ధే లక్ష్యం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన వారం రోజుల్లోనే వార్డు అభివృద్ధి లక్ష్యంగానే పనులు ప్రారంభించి వార్డ్ అభివృద్ధిపై వారికి ఉన్న అంకితభావాన్ని చూపారు.ఒకటవ వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్. గత పాలకుల నిర్లక్ష్యంతో ఒకటో వార్డులో గల స్మశాన వాటికలో ముండ్ల పొదలతో కమ్ముకొని అసౌకర్యంగా ఉండడం గమనించిన వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్ స్మశాన వాటికలో ముండ్ల పొదలను, చెత్త చెదారం జెసిపి,ట్రాక్టర్ సహాయంతో తొలగించారు.

స్థానం అనంతరం స్వరూప శేఖర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో ఒకటో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని అన్నారు.

## సమానత్వమే లక్ష్యం.. సామాజిక న్యాయమే మార్గం



**ప్రజాపక్షం/కరీంనగర్:** సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగి ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని కరీంనగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. రాణి ఆదేశాల మేరకు ముగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు, న్యాయవాది ఏ. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగం, పేదరికం, లింగ వివక్ష మరియు మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టడమే ఈ దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశమని వివరించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు న్యాయవాదులు, పానేల్ అడ్వకేట్ లు పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్ర ప్రకాష్ రెడ్డి, రాచకొండ దేవేందర్ లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మత, వర్గ విభేదాలు లేకుండా అందరికీ న్యాయం అందాలనే రాజ్యాంగ ఆశయాలను గౌరవించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పెందోట జ్యోతి, డి.ప్రకాష్, పి.పద్మ, శ్రీనివాస్, నాగభూషణం సిహెచ్.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సామాజిక న్యాయంపై విద్యార్థులు అడిగిన పలు సందేహాలను న్యాయ నిపుణులు నివృత్తి చేశారు.

## అత్యాధునిక సాంకేతికతతో 'యశోద'లో వెన్నెముక శస్త్రచికిత్స



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్‌:** హైదరాబాదులోని సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో వెన్నెముక వైకల్యాలకు అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో శస్త్రచికిత్స అందుబాటులో ఉందని స్పైన్ సర్జన్ డాక్టర్ మధు కిరణ్ యార్లగడ్డ తెలిపారు. కరీంనగర్‌లోని యశోద ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మినిమల్లీ ఇన్వాసిస్ స్పైన్ సర్జరీ వంటి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి డిస్క్ సమస్యలు, వెన్నెముకలో నరాలు నొక్కబడడం వంటి వాటికి కేవలం 0.8 సెంటీమీటర్ల (వేలిముద్ర పరిమాణం కంటే చిన్న) కోతతోనే చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. ఫలితంగా తక్కువ నొప్పితో పాటు వేగవంతమైన రికవరీ ఉంటుందన్నారు. ఆపరేషన్ జరిగిన రోజే పేషెంట్లు ఇంటికి వెళ్లిపోవచ్చని తెలిపారు. ఇది పూర్తిగా ఎండోస్కోపి ద్వారా (చిన్న కెమెరా) ఖచ్చితమైన చికిత్స జరుగుతుందన్నారు. గతంలో విఫలమైన సర్జరీలను సరిచేయడం, వెన్నెముకలో పలు చోట్ల ఎముకలను అతికించడం తీవ్రమైన వెన్నెముక గాయాలు, కణితుల వంటి కేసులను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నరాలకు హాని జరగకుండా చూసే న్యూరో మానిటరింగ్ వంటి పద్ధతుల ద్వారా రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. తీవ్రమైన గాయాల తర్వాత వెన్నెముకను తిరిగి నిలబెట్టడం నుంచి వెన్నెముక క్యాన్సర్ కణజతుల వరకు సాంకేతిక నైపుణ్యం వినియోగిస్తామన్నారు. సోమాజిగూడ ఆసుపత్రిలో అనేక మంది చికిత్సలు తీసుకుంటున్నారని, విదేశాల కంటే ఇక్కడ తక్కువ ఖర్చుతో నాణ్యమైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

## నా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము కమలాకర్‌కు లేదు

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడే దమ్ము ధైర్యం లేకుండా పోయిందని, తాను సంధించిన ప్రశ్నలకు జవాబు చెప్పలేక, పనికిమాలిన వాళ్లతో నాపై అసత్య ప్రచారాలు చేయించడానికి సిగ్గుండాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు శనివారం రోజున గుగ్గిల రమేష్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. గంగుల కమలాకర్ పై తాను చేసిన విమర్శలకు కట్టుబడి ఉన్నానని, మాట్లాడిన భాషలో ఎక్కడ కూడా అన్ పార్లమెంటరీ వర్డ్స్ ఉపయోగించలేదన్నారు. చేసిన వ్యాఖ్యలకు గంగుల కమలాకర్ తనపై విద్వేషంతో జవాబు చెప్పలేక మీడియా ముందుకు వచ్చి మాట్లాడలేక ధైర్యం, దమ్ము లేకనే ఆయన అనుచరులతో మాట్లాడిస్తున్నారని, ఇది ఆయన సిగ్గుమాలినతనానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే గుగ్గిల్లపు ఇంటిపై, వాసాల రమేష్ ఇంటిపై దాడులు చేయిస్తానని చెప్పిన కమలాకర్, నేటి వరకు దాడులు చేసే ధైర్యం చేయలేదని, భయపడ్డారన్నారు. గంగుల కమలాకర్ కు ఇప్పటికైనా దమ్ముంటే తాను ఎప్పుడు ఒంటరిగానే తిరుగుతానని, నువ్వు వస్తావో, నీ అనుచరులను పంపిస్తావో, దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. అసత్య ప్రచారాలునీ అనుచరులతో మాట్లాడించడం ఆపకపోతే నీ రాజకీయ జీవితంలో ఎన్ని మలుపులను మీడియా ముఖంగా ఆధారాలతో సహా బయట పెడతానని హెచ్చరించారు. గుగ్గిళ్ళపు రమేష్ అంటే ఆషామాషీ వ్యక్తి కాదని ఐదుసార్లు ప్రజా జీవితంలో నిలబడి గెలిచానని నీలాగా భూమాఫీయాను ప్రోత్సహించి, గుండాయిజాన్ని, రౌడీయిజాన్ని పెంచి పోషించలేదని, ప్రజలను ఇబ్బంది పెట్టేటువంటి పనులను చేయలేదని ఆయన చెప్పారు. నువ్వు ఎలా గెలుస్తావో మేము చూస్తామని సవాల్ విసిరారు. 2028లో బిజెపిని అడ్డుకొని చూడు నీకు దమ్ముంటే, నువ్వు ఎమ్మెల్యే గా నిలబడు నీస్థానం ఏమిటో చూపిస్తామన్నారు. నీ చుట్టూ ఉన్న కోటరీ మాయం చేశాం, కేవలం డబ్బుకు నీ ఎంగిలి మెతుకులకు ఆశపడ్డ వాళ్లు మాత్రమే నీవద్ద మిగిలారని, డబ్బు బలంతోనే నువ్వు మిగిలి ఉన్నావని, గంగుల ప్రజాబలం ప్రజావిశ్వాసం కోల్పోయాడని ఎద్దేవా చేశారు.

## శివ రుద్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువ మండల వికాస్ అభియాన్

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** మైభారత్ కరీంనగర్, శివరుద్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీరాములపల్లి యువజన సంఘం అధ్యక్షులు గుత్తికొండ పవన్ ఆధ్వర్యంలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమం ఇల్లందకుంట, జమ్మికుంట, హుజూరాబాద్ మండలా లకు సంబంధించిన మండల్ లెవల్ ప్రోగ్రామ్ శ్రీరాములపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ లో నిర్వహించారు ఈ సందర్భంగా బెస్ట్ విలేజ్ యూత్ గా శ్రీరాములపల్లి గ్రామ యూత్ సభ్యులని గుర్తించి యువతకి వాలీబాల్ బహుమతిగా ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమలో గ్రామ సర్పంచ్ గుత్తికొండ రమ్య రవికుమార్, కరీంనగర్ జిల్లా యువజన అధికారి ఎం.వెంకట్ రాంబాబు, ఉప సర్పంచ్ ఇంగ్లీ లక్ష్మయ్య, పంచాయిత్ కార్యదర్శి సుమలత, కారోబార్ వీరన్న, ఇంగిల్ రమేష్, యువజన సంగ నాయకులు మహేష్, టీ ప్రేమ్ చందు, టీ.రాకేష్, సుజిత్, వంశీ, రాజు, సాయి, సాత్విక్, ఏ.రాజు, కళ్యాణ్, మణికంఠ, చింటూ, ఆసిఫ్, నాగచరాన్, నాగ విష్ణు బబ్బి, జశ్వంత్, వరుణ్, ధనుష్, రాకేష్, ప్రశాంత్, రాజు, మణిచరణ్, నిఖిల్, పూర్ణ చందర్, వైభవ్, హరీష్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ కబడ్డీ రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు రాగంపేట యువకుడు ఎంపిక

**ప్రజాపక్షం/చొప్పదండిః** మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన తువ్వ ప్రశాంత్ అనే యువకుడు రాష్ట్రస్థాయి 2వ ఎడిషన్ సిఎం కప్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు గ్రామ సర్పంచ్ మామిడి రాజేశం తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆద్వర్యంలో నిర్వహించే ఈ టోర్నమెంట్ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి సిఎం కప్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో పురుషుల జట్టులో ప్రశాంత్ పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రశాంత్, ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్‌కుమార్‌లను గ్రామ సర్పంచ్ మామిడి రాజేశం, ఉపసర్పంచ్ కల్లెం రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు అభినందించారు.

## కౌన్సిలర్లకు గౌడ సంఘం సన్మానం

**ప్రజాపక్షం/చొప్పదండిః** మున్సిపల్ ఎన్నికల్లో చొప్పదండి గౌడ సామాజిక వర్గానికి చెందిన పట్టణ వైస్ చైర్ పర్సన్ పెరమాండ్ల మానస గంగయ్య గౌడ్, 12వ వార్డు ముద్దం రాజేశ్వరి తిరుపతిలను గౌడ సంఘం ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బుర్ర మల్లేశం, ఉపాధ్యక్షుడు బూరుగు కుమార స్వామి, కోశాధికారి బొడిగె శ్రీను, డైరెక్టర్‌లు బుర్ర కుమార్, కోటగిరి తిరుపతి, పూదరి శ్రీను, బట్టు రాజు, బొడిగె శ్రీనివాస్, బుర్ర మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన పొలాల్లో బోల్తాపడిన కారు

**ప్రజాపక్షం/శంకరపట్నంః** శంకరపట్నం మండలం మక్త గ్రామ శివారులో శుక్రవారం బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఓ సీడ్ కంపెనీకి చెందిన బొలెరో వాహనం కన్నాపూర్ వైపు వెళ్తుండగా మండలంలోని మక్త శివారులో అదుపుతప్పి పొలాల్లో బోల్తా పడడంతో వాహనం నడుపుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. బోల్తాపడిన వాహనాన్ని క్రేన్ సహాయంతో బయటకు తీశారు.

## అట్రాసిటి కేసు నమోదు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** గత పది రోజుల క్రితం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొంపల్లి లక్ష్మి విజయ్‌కుమార్ దంపతుల కుమారుడు విద్వాన్ష్ ఓ అంగన్వాడీ స్కూల్‌లో చదువుతుండగా,అకారణంగా బాలుడిని చితకబాది కన్ను భాగం వద్ద తీవ్రంగా గాయపరిచి కారకురాలైన టీచర్ సల్వాని రాణి పై పోలీసులు శుక్రవారం విచారణ చేపట్టారు. పోలీసుల దర్యాప్తులో సాక్షుల విచారించగా నిందుతురాలు బాలుడని కొట్టి గాయపరిచినట్లు రుజువుకావడంతో టీచర్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్‌రెడ్డి మీడియా ప్రకటనలో తెలిపారు.

# అంగన్‌వాడీ చిన్నారులకు వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రం లోని చిన్నారులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా. ఎల్. వనజ పిల్లలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి, తగిన చికిత్స అందించడంతో పాటు తల్లిదండ్రులకు సరైన ఆహారపు అలవాట్లు, పోషకాహారం ప్రాముఖ్యతపై అవ



గాహన కల్పించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కే వైద్యాధికారి డాక్టర్ మౌనిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ భాస్కర్, పీహెచ్ఎన్ హేమలత, సూపర్వైజర్ సుశీల, ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణి, అంగన్వాడి టీచర్లు, ఆర్‌బిఎస్‌కే సిబ్బంది సోనీ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని వెంగలాపూర్ గ్రామంలో శుక్రవారం ఉద్యాన వన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ పంటపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మపురి ఉద్యానవన అధికారిని అర్చన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ల వానల వల్ల నష్టం ఉండదని, చీడ పీడల బెడద తక్కువగా ఉంటుందని కోతుల బెడద ఉండదని రైతులు ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు. దీనికిగాను ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీలు ఇస్తుందని ఆయిల్ పామ్ మొక్కలపై 90 శాతం సబ్సిడీ ఉంటుందని ఒక మొక్కకి రైతు రూ.20/ చెల్లిస్తే సరిపో తుందని అన్నారు. డ్రిప్‌పై ఎస్సీ, ఎస్టి రైతులకు 100శాతం సబ్సిడీ ఉంటుందని, బిసి లకు 80 శాతం సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఎకరానికి రూ.4200 /సంవత్సరానికి చొప్పున నాలుగు సంవత్స



రాల వరకు నిర్వహణ ఖర్చులు అందిస్తున్నామని అన్నారు. ఒకసారి ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల పాటు దిగుబడి పొందుతాడని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, మార్కెట్ కు దిగులు పడాల్సిన అవసరం లేదని 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్‌కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మేడిపల్లి రాంరెడ్డి , సత్తయ్య, శంకరయ్య, ఉద్యాన విస్తరణ అధికారి వంశీ కృష్ణ ,లోహియా ఎడిబిల్ అయిల్ ఫీల్డ్ ఆఫీసర్ సంజీవ్, రైతులు పాల్గొన్నారు.

## పెండింగ్ డిఎ బకాయిలను వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/ధర్మపురి :** తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డిఏ వాయిదాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం ధర్మపురి మండలం లోని దొంతపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న పాఠశాల సముదాయ సమావేశం లో నిరసన తెలిపి మండల విద్యాధికారి ఎస్ సీత లక్ష్మి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏలను వాయిదాల రూపంలో చెల్లించడం బాధాకరమని, ప్రభుత్వం సకాలంలో వీటిని చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వల్ల వాయిదాల ద్వారా రావలసిన మొత్తం సుమారు 1200 కోట్లకు చేరడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేస్తున్న 700 కోట్ల నిధులలో భాగంగా



ఫిబ్రవరి నెల తప్పనిసరిగా సీపీఎస్ బకాయిల కోసం కేటాయించాలని కోరారు. అలాగే గత ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మినేని ప్రభాకర్ టిఎస్ సిపిఎస్ఈయు నాయకులు సందుపట్ల రమేష్,సౌందారికారి రాజేష్, బండారి రాజు, బైరి మల్లేష్, మోటూరి నరేష్, చంద్రకళ, రజిత, సింధుజ, సునీత, సీనియర్ ఉపాధ్యాయ సంఘ నాయకులు దాసరి భీమయ్య, బుగ్గారాపు హరీష్, పులి రమేష్,అసం శ్రీనివాస్, సాదు శ్రీకాంత్,మెరుగు రమేష్,వొజ్జల మహేష్,బండి ప్రవీణ్ పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి పెద్దన్నలా చేయూత

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పేదింటి ఆడబిడ్డ వివాహానికి పెద్దన్న లా మారి చేయూత నిచ్చిన మడ్డి సాయి కిషోర్ గౌడ్.సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామానికి చెందిన పేదింటి ఆడబిడ్డ దండవేణి శాంత కుమార్తె దండవేణి సంధ్య వివాహం ఈ నెల 25వ తేదిన ఉండగా విషయం తెలుసుకున్న ఐతరాజుపల్లి యువనాయకులు వై కె ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ్డి సాయికిషోర్ గౌడ్



వై కె ఫౌండేషన్ సంస్థని ఆశ్రయించి వై కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 వేల రూపాయల విలువ గల పెళ్లి బోల్లు ఆ కుటుంబానికి అందజేసి బాసటగా నిలిచారు.ఈ సందర్భంగా మడ్డి సాయికిషోర్ గౌడ్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ వివాహానికి చేయూత అందించే ఒక గొప్ప అవకాశం రావడం చాలా సంతోషం గా ఉందని అలాగే నేను అడిగిన వెంటనే నాపై నమ్మకం ఉంచి స్పందించి అండగా నిలిచిన వై కె ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు మరియు కృతజ్ఞతలు తెలియజేసారు అనంతరం బోల్లు అందజేసిన సాయికిషోర్ గౌడ్ మరియు వై కె ఫౌండేషన్ సభ్యులకు ఆడబిడ్డ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో స్థానిక వార్డు సభ్యులు దాసరి రమ్య రెడ్డి, కొత్తూరి నవతా సత్యనారాయణ, ఐతరాజుపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈర్ల మల్లయ్య, కల్వల కనుకయ్య, గ్రామస్తులు దండవేణి స్వామి, సతీష్, యువకులు అరవింద్,అమరేందర్, నవీన్,శ్రీకాంత్,రాహుల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గాజంగి నందన్నకు కార్పొరేషన్ పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/మెట్పల్లి :** శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి బాపూజీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందన్నకు టీజీఎస్ ఆర్టీసీ చైర్మన్ గా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. నందన్న జిల్లా అధ్యక్ష పదవి చేపట్టిన కొద్ది కాలంలోనే జిల్లాలో ఉన్న ఐదు మున్సిపాలిటీలలో నాలుగు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తేవడం హర్షించదగ్గ విషయమని వారి నాయకత్వ పటిమతో ధర్మపురి జగిత్యాల్ కోరుట్ల ,మెట్పల్లి మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగర వేశారని బాపూజీ అన్నారు.జిల్లాలో ఉన్న నాయకులను ,కార్యకర్తలను ఐక్యం చేసి అందరు నాయకులను ఒక తాటిపై తెచ్చి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసి నాలుగు మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం చేశారని వారి సేవలను గుర్తించి వెంటనే నందనకు కార్పొరేషన్ పదవి ఇచ్చి గౌరవించాలని అందె మారుతి బాపూజీ ప్రభుత్వాన్ని కోరారు.

## డిఎస్‌పి చేతులమీదుగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం గోవిందుపల్లె గ్రామానికి చెందిన ముగ్గురు నిరుపేద విద్యార్థులకు జగిత్యాల డి ఎస్ పి రఘు చందర్ శుక్రవారం దేవస్థానం ఈవో శ్రీనివాస్,పోలీస్ అధికారులతో కలిసి సైకిళ్లను పంపిణీ చేశారు. గోవిందుల పల్లి గ్రామానికి చెందిన ఎస్. పవన్ కుమార్,ఎల్ .విష్ణువర్ధన్, జి అవంతిక లు నేరెళ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ప్రతిరోజు నడుచుకుంటూ పాఠశాలకు రాకపోకలు సాగిస్తున్నారు. కాగాఇటీవల ధర్మపురికి చెందిన సామాజిక సేవకులు రేణికుంట రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి డి ఎస్ పి తో పాటు దేవస్థానం ఈవో, స్థానిక పోలీసు అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సదరు పేద విద్యార్థుల పరిస్థితిని వీరు తెలుసుకొని,డీఎస్పీ ఆధ్వర్యంలో ఇరువురు విద్యార్థులకు,దేవస్థానం ఈవో శ్రీనివాస్ పక్షాన ఓ విద్యార్థికి సైకిళ్లను బహూకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ ఎలపాటి రాంనర్సింహారెడ్డి, ఎస్‌ఐలు గురుక మహేష్,రవీందర్ కుమార్ పాల్గొన్నారు.

## దుబ్బ రాజేశ్వర స్వామి ప్రసాదం అందజేత

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల డిఆర్‌డివో పిడి రఘువరన్‌కు, డిపివో మదన్ మోహన్‌లను పెంబట్ల గ్రామ సర్పంచ్ కొలపాక రాధ రాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, కారోబార్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్‌ను ఆదర్శ మున్సిపల్ గా తీర్చిదిద్దుతా

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకున్న జిందం కళచక్రపాణి శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎమ్మెల్యే కేటీఆర్ నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజలందరికీ పారదర్శకమైన పాలనను అందిస్తానన్నారు. సిరిసిల్లను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తా స్వచ్ఛ సిరిసిల్లగా రాష్ట్రంలోనే ఆదర్శ పురపాలక సంఘంగా తీర్చిదిద్దేందుకు కార్యవర్గంతో కలిసి కృషి చేస్తానన్నారు. చైర్మన్ పదవి చేపట్టడానికి సహకరించి మద్దతు తెలిపిన కౌన్సిలర్ సభ్యులకు, మూడవ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గరీమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే లను మర్యాదపూర్వకంగా కలిశారు.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా కాంగ్రెస్ ప్రభుత్వం



చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మున్సిపట్ల లక్ష్మి నారాయణ డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్‌కు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కామారెడ్డి ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఆనాడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రిజర్వేషన్లను పూర్తి స్థాయిలో అమలు చేయకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలను పూర్తి చేసి బీసీలకు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, నాయకులు వెన్న మహేష్, రాపర్తి రవి, రాచకొండ రోజ, సంజయ్ సాగాంట్, గుంటి గంగారాం, బండెల మల్లయ్య, హృషికేష్ తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారంతో ఎన్నో ప్రయోజనాలు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారంతో గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్ అన్నారు. ఈమేరకు శుక్రవారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించిన పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా గర్భిణీలకు సీమంతం చేపట్టి, చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రసన కార్యక్రమాలను సర్పంచ్ చేతుల మీదుగా జరిపించి బాలామృతాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల నరసయ్య,వార్డు సభ్యులు అమీన్ లక్ష్మ య్య, సాగర్ సుశీల హారిక జలపతి పంచాయతీ కార్యదర్శి మోహన్, ఎం.ఎల్.హెచ్.పి విక్రమ్, వైద్య సిబ్బంది జ్యోతి అనూష ఉమా రేఖ, నాయకులు బైరి రవికుమార్ వెంకటి ,నర్సయ్య పోచయ్య ,తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాయక గూడెం సర్పంచ్ కొత్తూరి పుష్పనాథ్‌కు రాష్ట్ర ప్రభుత్వం బీద మధ్య తరగతి ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ పుష్పనాథ్‌కు మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లు శుక్రవారం గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. గృహ ప్రవేశం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతో నేడు సాధ్యం అయిందని అన్నారు. అర్హులైన అందరికి రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేశ్వరీ, మాజీ ఉప సర్పంచ్ ఏలూరి గంగారెడ్డి, రవీందర్, గంగారెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక పునరావాస సహాయానికి దివ్యాంగులకు ఇంటర్వ్యూలు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఆర్థిక పునరావాస సహాయ పథకానికి సంబంధించి జిల్లాలోని ఆయా మండలాల నుంచి దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దివ్యాంగుల ఆర్థిక సహాయ పునరావాస పథకం కింద జిల్లాకు 14 యూనిట్లు మంజూరు కాగా ఒక్కో యూనిట్ విలువ రూపాయలు 50,000 వేలు. 100% రాయితీ ఉంటుంది. జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన 38 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(ఐడీఓసీ)లో శుక్రవారం దివ్యాంగులకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. 37 మంది దివ్యాంగులు హాజరుకాగా, వారికి సంబంధించిన సర్టిఫికెట్లు, అర్హతలు పరిశీలించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటర్వ్యూలో డీఆర్డీఓ గీత, డీడబ్ల్యూఓ లక్ష్మీ రాజం, ఎస్సీ కార్పొరేషన్ అధికారి స్వప్న, ఏవో మెప్మా మీర్జా ఫసహత్ అలీ బేగ్ ఉన్నారు.



## సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రాష్ట్రంలో సబ్బండ వర్ణాల కోసం సామాజిక తెలంగాణ లక్ష్యంగా అధినేత్రి కవిత ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారని తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ రూప్ సింగ్ అన్నారు.శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోపెద్దపల్లి జిల్లా జాగృతి అధ్యక్షులు కోదాటి శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రూప్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం విస్మరించి ప్రచార అర్భటాలలో మునిగి తేలుతున్నాయ న్నారు. తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల పక్షాన రాజలేని పోరాటం చేస్తున్నామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి బలపరిచిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులను ప్రజలు గెలిపించడం శుభ పరిణామ న్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో జాగృతి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పెద్దపెల్లి జిల్లాలో జాగృతి అభ్యర్థులు అధిక స్థానాల్లో విజయం సాధించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 13 మండలాల్లో రిజర్వేషన్లకు అనుకూలంగా అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలని స్థానిక నాయకులకు సూచించారు.అనంతరం సుల్తానాబాద్ కు చెందిన యువ న్యాయవాదులు కరుణాకర్,ప్రశాంత్ లు జాగృతి పార్టీలో చేరగా వారికి జాగృతి కండువా కప్పి రూప్ సింగ్ ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యాలయం కార్యదర్శి పోన్నమనేని బాలాజీ రావు, నాయకులు బొంగాని శంకరయ్య,సలేంద్ర కొమరయ్య,ఆవుల రాజేష్ యాదవ్,నిట్టూరి కవితరాజు పాల్గొన్నారు.

## కాలింది చిత్తు కాగితాలేనా..!

### ఎంఆర్ఓ బిల్డింగ్‌పై కాగితాలు అంటిచడంపై మతలాబు ఏంటీ?

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రంలోని స్థానిక ఎంఆర్వో కార్యాలయంపై శుక్రవారం ఉదయం సుమారు 11గంటల ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో చుట్టుప్రక్కల వారు ఉలిక్కిపడ్డారు. ఈ విషయం స్థానికంగా చర్చినీయంశంగామారింది. ఈ సంఘటనపై ఆరా తీయగా, చిత్తు కాగితాలు అంటించారని, ఒకవేళ అవి చిత్తుకాగితాలే అయితే వాటిని భవనం ముందు ఖాళీ ప్రదేశంలోగాని, చెత్త బండిలో గాని వేయాలి కాని, భవనం పైకి తీసుకువెళ్లి అంటించడం ఏంటి అని పలువురు గుసగుసలాడారు. ఇట్టి విషయం పై వచ్చిన అనుమానాలను అధికారులు నివృత్తి చేయవలసిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

## కళాశాలలో ప్రకృతి, సైన్స్‌పై అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్:** శుక్రవారం రోజున గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రకృతిని, విజ్ఞానిక దృక్పథాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే అంశాల పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకృతి ప్రజాకవి జయరాజు, మరియు విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్, గాయత్రి కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, అమ్మ నేత్ర అవయవదాన ప్రోత్సాహక సంఘం నేత ఈశ్వర లింగం పాల్గొనడం జరిగింది. ముఖ్యఅతిథి జయరాజ్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడాలని ఈ భూమండలం మీద సకల జీవ రాశి మనుగడ సాధించాలంటే గాలి నీరు అందరికీ అవసరమని అవి నేడు కలుషితమవుతున్నాయని మానవులు విచ్చలవిడిగా యంత్రాల వాడకం వల్ల, అనేక రకాల ఫ్యాక్టరీల వల్ల మరియు పంటలలో ఎరువులు మరియు రసాయనాలు వాడకం వల్ల, ప్లాస్టిక్ వినియోగం వల్ల, మానవుడు సృష్టించే వ్యర్థాల వల్ల గాలి నీరు ఆహార పదార్థాలు కలుషితమవుతున్నాయని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాత్ర కోఆర్డినేటర్ టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఏ విజయ్ కుమార్, విజ్ఞాన్ దర్శిని రాష్ట్ర అధ్యక్షులు ఆదం రాజు, విజ్ఞాన దర్శిని నాయకురాలు శోభారాణి ,విజ్ఞాన దర్శిని రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అలీ ,యువజన సంఘం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి సురేష్, గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ జే రవీందర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువతీ ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణానికి చెందిన 33 సంవత్సరాల యువతికి తీవ్రమైన కడుపు నొప్పి తో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రాగా గైనకాలజిస్ట్ డాక్టర్ రవళిక పేషెంట్ కు పరీక్షలు జరపగా పేషెంట్ కు ఎడమ వైపు అండాశయంలో దేర్మయుడు సిస్ట్ ఉందని గుర్తించి. వెంటనే ఆ మహిళకు అధునాతన పద్ధతిలో డాక్టర్ అమర సింహా రెడ్డి, లాప్రోస్కోప్ సర్జన్ తో లాప్రోస్కోప్ పద్ధతిలో అత్యవసర శస్త్ర చికిత్స చేసి ఆ సిస్ట్ ను తీసివేసి ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్ తెలిపారు.ఈ ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృందం డాక్టర్ అమర సింహా రెడ్డి, డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రవళిక మరియు డాక్టర్ స్వాతి. ఈ సర్జరీ చేసిన వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను, ఆర్థో సేవలు ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్‌ను కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కొంగు బంగారం కొమురన్న జాతర!



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఆనకట్ట సమీపాన మూర్మూర్‌లో శ్రీ మూర్మూర్ కొమురన్న జాతర గత 66 ఏళ్లుగా వైభవంగా జరుగుతోంది. మహా శివరాత్రి పర్వదినం అనంతరం జరిగే ఈ జాతరకు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి భక్తులు, శివసత్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ఈనెల 27 నుంచి 4 రోజులపాటు కొమురన్న జాతర నిర్వహిస్తున్నట్లు, మూర్మూర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీమల్లిఖార్జున స్వామి దేవాలయంలో స్వామి వారి విగ్రహంతోపాటు గణపతి, సుబ్రహ్మణ్య, కేతమ్మ, మేడలమ్మ, శివనందీశ్వర, ముత్యాల పోచమ్మ, మదన పోచమ్మ, గంగాదేవి, రేణుకా ఎల్లమ్మ విగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్టాపనలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీకొమురన్న జాతర మల్లిఖార్జున దేవస్థాన ఆహ్వాన కమిటి కార్యనిర్వాహకులు గోపు అయిలయ్య యాదవ్ తెలిపారు. తమ కోర్కెలు తీర్చే కొంగు బంగారం కొమురన్న జాతరగా భక్తులు పిలుచుకునే ఈ జాతరను మూర్మూర్‌కు చెందిన వాక్సిద్ధి గోపు కొమురయ్య పేరిటా అతని అయిదుగురు కుమారులు గోపు పోచయ్య యాదవ్, గోపు బొర్రయ్య యాదవ్, గోపు మల్లయ్య యాదవ్, గోపు చంద్రయ్య యాదవ్, గోపు అయిలయ్య యాదవ్‌లు ప్రతిఏటా నిర్వహిస్తున్నారు. కొమురన్న నిర్యాణం పొందినచోటే శ్రీమల్లిఖార్జునస్వామి దేవాలయాన్ని నిర్మించి ప్రతియేటా జాతరను నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద మూర్మూర్ పాత గ్రామం ముంపునకు గురవడంతో శ్రీమల్లిఖార్జునస్వామి దేవాలయాన్ని తిరిగి నూతనంగా నిర్మించారు. గోదావరిఖని ఆర్‌టీసీ బస్టాండు నుంచి జాతర జరిగే ప్రదేశం వరకు ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కల్పించినట్లు, జాతర జరిగే ప్రదేశంలో భక్తులకు విడిది, తాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు వంటి అన్ని సదుపాయాలు కల్పించినట్లు గోపు అయిలయ్య యాదవ్ తెలిపారు. శ్రీమల్లిఖార్జునస్వామి విగ్రహ ప్రతిష్టాపన, కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ నేపథ్యంలో సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన 10 పరీక్షా కేంద్రాల వద్ద తేది 25022026 నుండి 1803 2026 వరకు ప్రతిరోజు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 163 బిఎన్ఎస్ఎస్ (సెక్షన్ 144) అమల్లో ఉంటుందని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి ప్రకటనలో తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. **అమలులో ఉండే నిబంధనలు:** ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడవద్దని,నిషేధిత వస్తువులతో పరీక్షా కేంద్రాల వద్ద సంచరించరాదని,పరీక్షా కేంద్రం నుండి 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసివేయాలని సూచించారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/చందుర్తి :** మండలం లోని తిమ్మాపూర్ గ్రామం లో శుక్రవారం గ్రామ సర్పంచ్ కోపెల్ల శంకర్ అధ్యక్షతన రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు తెలిపారు.రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి జీవామృతం, బీజామృతం, ఆవుపేడ, ఆవు మూత్రం వంటి సహజ ఎరువులను వాడాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ , కృషి సఖీలు అనూష,గంగజల, సేంద్రీయ ఆదర్శ రైతు సూత్రం కరుణాకర్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/చందుర్తి :** మండలం లోని రామన్నగ్రామం లో హనుమాన్ ఆలయ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ పోతరాజు భారతి నగేష్ అర్చకులు పవన్ శర్మ చేతుల మీదుగా శుక్రవారం భూమి పూజ చేశారు.ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు సహకరించడం అభినందనీయమన్నారు. వీలైనంత తొందరగా ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ వేణు , ఆలయ కమిటీ అధ్యక్షులు బొడ్డు భూమయ్య,ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి , నాయకులు గుడిసె రమేష్ ,బుర్ర మల్లేశం,వెంకటేశం , లచ్చిరెడ్డి , బత్తుల సురేష్ , రాజిరెడ్డి , మహేందర్ రెడ్డి , ముత్తయ్య ,శ్రీను , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో అడ్డుగా ఉన్న చెత్తాచెదారం తొలగింపు

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** చీకోడు గ్రామం లో మల్లన్న సాగర్ నీటి కాలువలో నీళ్లు రాకుండా అడ్డుగా ఉన్నటువంటి పూడిక , చెట్లను సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు జేసీబీ ద్వారా తీసి వేయించారు. త్వరగా మల్లన్న సాగర్ నీళ్లు వచ్చి వరి పంటలకు అందే విధంగా అధికారితో సర్పంచ్ మాట్లాడరు . ఈ కార్యక్రమంలో , ఉపసర్పంచ్ ఆస రంజిత్, వార్డు మెంబర్ బనక నాగరాజ్ , సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి కౌన్సిలర్ కానుక

**ప్రజాపక్షం/ధర్మపురి :** తనవార్డు పరిధిలో జరిగే ఆడబిడ్డల పెళ్లికి మేనమామ కానుకగా రూ.5016 అందిస్తానని ఎన్నికల్లో మాట ఇచ్చిన కౌన్సిలర్ శుక్రవారం హామీని నిలుపుకుంటూ సదరు మొత్తాన్ని కానుకగా అందించి ఆదర్శంగా నిలిచారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీలో 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా చీపిరిశెట్టి రాజేష్ బరిలో నిలిచారు.ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం చేస్తూ తమ వార్డులో ఏ అమ్మాయి వివాహం జరిగినా తనవంతుగా రూ.5016 పెళ్లికట్నంగా అందిస్తానని ప్రకటించాడు. గెలిచాక తన హామీ నిలుపుకుంటూ శుక్రవారం 13వ వార్డులోని లింగం హర్షిణి వివాహం జరగ్గా కౌన్సిలర్ రాజేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ప్రకటించిన పెళ్లికట్నం అందించారు.

# నిర్మల్ పర్యాటకానికి 'జూ'లు.. వెంగ్వపేట, వాస్తపూర్ జలపాతాలకు మహర్దశ..!

### నియోజకవర్గ అభివృద్ధిపై హైదరాబాద్‌లో కీలక భేటీ..

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:**నిర్మల్ నియోజకవర్గాన్ని పర్యాటక చిత్రపటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కుచాడి శ్రీహరి రావు నడుం బిగించారు.ప్రకృతి సిద్ధమైన వనరులను పర్యాటక కేంద్రాలుగా మార్చడమే లక్ష్యంగా ఆయన బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును కలిశారు.నిర్మల్ ప్రాంతంలోని అపారమైన పర్యాటక అవకాశాలను నిధుల మంజూరుకై వినతిపత్రం అందజేశారు.

**పర్యాటక హబ్‌గా వెంగ్వపేట - వాస్తపూర్ ..**

ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ,సోన్ మండలంలోని వెంగ్వపేట చెరువును కేవలం సాగునీటి వనరుగానే కాకుండా,పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని మంత్రికి వివరించారు.చెరువు చుట్టూ సుందరీకరణ పనులు చేపడితే స్థానికులకు ఉపాధి దొరకడమే కాకుండా,పర్యాటకులకు మంచి వేదిక అవుతుందని పేర్కొన్నారు.అలాగే,మామడ మండలంలోని ప్రకృతి ఒడిలో దాగి ఉన్న వాస్తపూర్ జలపాతాన్ని పర్యాటక ప్రాంతంగా గుర్తించాలని కోరారు. రహదారులు,కనీస వసతులు కల్పిస్తే ఉత్తర తెలంగాణలోనే ఇది ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారుతుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**సానుకూలంగా స్పందించిన మంత్రి**

శ్రీహరి రావు విన్నపంపై మంత్రి జూపల్లి కృష్ణారావు సానుకూలంగా స్పందించారు.నిర్మల్ నియోజకవర్గంలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,వెంగ్వపేట చెరువు,వాస్తపూర్ జలపాతం



అభివృద్ధికి సాధ్యాసాధ్యాలను పరిశీలించి త్వరలోనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.మంత్రిని కలిసిన వారిలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి,మామడ తాజా మాజీ జడ్పీటీసీ సంతోష్,వెంగ్వపేట మాజీ సర్పంచ్ రమేష్ కుమార్,జిల్లా కాంగ్రెస్ నాయకులు కొట్టే శేఖర్,నాయనగారి మురళి, అజయ్, రామారావు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ పనులపై వర్యవేక్షిణ మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి..

**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలోని పలు వార్డులలో శుక్రవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి పలువురు కౌన్సిలర్స్ పారిశుద్ధ పనులపై పర్యవేక్షణ గావించారు.పట్టణంలోని పార్టీ(బి) రహదారిలో గల డంపు యార్డ్ ని పరిశీలించారు.ఇట్టి డంప్ యార్డ్ వల్ల తలెత్తున్న సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే సమస్యలు పరిష్కారమవుతాయి అంటూ ప్రజలకు భరోసా కల్పించారు.

## ఉచిత రక్త మార్పిడి కేంద్రం పరిశీలన

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో గల ఉచిత డయాలసిస్ రక్త మార్పిడి కేంద్రాన్ని శుక్రవారం ఉస్మానియా ఆస్పత్రి వైద్యులు సందర్శించారు. రక్త మార్పిడి చేసుకున్న రోగులకు ఆరోగ్య ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా..? అని వారి ఆరోగ్య పరిస్థితిని వారికి అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ పేషెంట్లకు అవసరమైన మందులను రాసి ఇచ్చి వారికి సూచనలు చేశారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఉస్మానియా ఆస్పత్రికి రావాలని సూచించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విజేత, డాక్టర్ రాథోడ్ లతో పాటు ఉచిత డయాలసిస్ బోధన్ కేంద్రం నిర్వహకులు క్లస్టర్ మేనేజర్ శ్రీహరి, మయూర్, కళ్యాణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎఫ్‌పిఒపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ఎడపలి:**ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం రైతు ఉత్పత్తిదారుల సంఘం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఫ్పీఓ ఫాకల్టీ వెంకన్న విచ్చేసి, రైతులకు ఎఫ్‌పీఓ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రైతులు బృందాలుగా ఏర్పడటం ద్వారా కలిగే ప్రయోజనాలు, సాగు ఖర్చు తగ్గించుకోవడం, పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందే మార్గాల గురించి ఆయన పూర్తి అవగాహన కల్పించారు. రైతులందరూ సమిష్టిగా ఉంటేనే వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధ్యమని, ఎఫ్‌పీఓ ద్వారా ప్రభుత్వ పథకాలను సులభంగా పొందవచ్చని ఆయన సూచించారు. ఈ అవగాహన సమావేశంలో సొసైటీ కార్యదర్శి గంగారెడ్డి, జాన్కంపేట్ గ్రామ రైతులు, సొసైటీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బైంసాలో 'విజ్‌మోని' శాఖ ప్రారంభం..

### శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు నీటి డిస్పెన్సర్ల పంపిణీ

**ప్రజాపక్షం/బైంసా:**బైంసా పట్టణంలో విజ్‌మోని సంస్థ యొక్క నూతన శాఖను ఈ రోజు జోనల్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.అడ్రస్ కునాల్ కాంప్లెక్స్ ఎల్ఐసి భవనం పక్కన బస్టాండ్ రోడ్ బైంసా ఈ సందర్భంగా జోనల్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,బైంసా పరిసర ప్రాంత ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాల ఆర్థిక సేవలను అందుబాటులోకి తీసుకురావడమే ఈ శాఖ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.కస్టమర్ సంతృప్తి,పారదర్శకత వేగవంతమైన సేవలే విజ్‌మోని ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు.ఈ శాఖ ద్వారావిదేశీ కరెన్సీ మార్పిడి విదేశాలకు డబ్బు పంపే సౌకర్యం ఫారెక్స్ ట్రావెల్ కార్డ్ సేవలు,విమాన టికెట్ బుకింగ్,హాలిడే ప్యాకేజీలు తక్కువ వడ్డీ రేటుతో గోల్డ లోన్ వంటి సేవలు అందిస్తుంది.అదేవిధంగా సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సి.ఎస్.ఆర్) కార్యక్రమాలలో భాగంగా సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తోంది.ఈ సందర్భంగా స్థానిక శిశుమందిర్ పాఠశాల విద్యార్థులకు పాఠశాల బ్యాగులు పుస్తకాలను పంపిణీ చేశారు.అదనంగా విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు నీటి డిస్పెన్సర్లు అందజేశారు.సమాజ అభివృద్ధికి విజ్‌మోని కట్టుబడి ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ హెడ్ రాజ్‌కుమార్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్‌పర్సన్,వైస్ చైర్మన్‌లకు 'ట్రస్మా'ఘన సన్మానం

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:**తెలంగాణ గుర్తింపు పొందిన స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైరపర్సన్ అప్పల కావ్య,వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తిలను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.బుధవారం జిల్లా కేంద్రంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో అసోసియేషన్ ప్రతినిధులు వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..విద్యావంతులైన వారు మున్సిపల్ పాలన బాధ్యతలు చేపట్టడం సంతోషదాయకమని పేర్కొన్నారు.పట్టణాభివృద్ధిలో,విద్యా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో మున్సిపల్ యంత్రాంగానికి తమ అసోసియేషన్ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.అనంతరం మున్సిపల్ చైరపర్సన్ అప్పల కావ్య మాట్లాడుతూ..పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని,ప్రైవేట్ విద్యాసంస్థల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సానుకూలంగా స్పందింస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు అయ్యన్న గారి శ్రీధర్,ఈసీ మెంబర్ షబ్బీర్ అహ్మద్,నిర్మల్ పట్టణ ఉపాధ్యక్షుడు ముజీబ్,కార్యదర్శి శ్యామ్ ప్రకాష్,నాయకులు జీషన్,శివ పాల్గొన్నారు.వీరితో పాటు కడ్తల్ గ్రామ సర్పంచ్ గుర్రం రాము,వార్డు మెంబర్ భీమన్న తదితరులు ఉన్నారు.



# యోగ భారతదేశ ప్రాచీన వైద్య విధానం

**ప్రజాపక్షం/మోర్తాడ్:**మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ఛైర్మన్ డాక్టర్ టి.పెద్దన్న మార్గదర్శకత్వంలో శీతాకాల ప్రత్యేక శిబిరం నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో యోగా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా డేలో సూర్య నమస్కారాలు, ప్రాణాయామము, అనులోమ్, విలోమ్ కపాల్భాతి, భ్రామరి వంటి ప్రాణాయామక్రియలను యోగా క్రియలను విద్యార్థులకు వాలంటీర్స్‌కు గ్రామ యువకులకు నేర్పించారు. యోగ మన భారతదేశ ప్రాచీన వైద్య విధానం, ఇది శరీరాన్ని, మనస్సును కలిపే ప్రక్రియ, దీని ద్వారా ఆరోగ్య భారతాన్ని నిర్మించడం జరుగుతుందని ప్రోగ్రామ్ అధికారి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మగ్రిపల్లి భూపతి పేర్కొన్నారు. విద్యార్థి విద్యార్థులకు డ్రగ్స్ పట్ల అవగాహన కల్పించారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని తెలియచేశారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ పుప్పాల నరేష్, ఉప సర్పంచ్ సదానంద గౌడ్, పంచాయతీ కార్యదర్శి మహిపాల్, పంచాయతీ, హెల్త్ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, అధ్యాపక, ఆధ్యాత్మిక సిబ్బంది పాల్గొన్నారు.



## మార్చిలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వార్షిక సమావేశం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :**ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వార్షిక సమావేశం మార్చి 1న నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. శుక్రవారం ఇందూరు యువత కార్యాలయంలో ఏర్పాటు చేసిన నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ వార్షిక సమావేశం ముఖ్య ఉద్దేశ్యం సంవత్సరకాలంలో చేసిన సేవ కార్యక్రమాలు నిత్యం కొనసాగుతున్న కార్యక్రమాలు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికపై సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సర కాలంలో సేవల్లో ప్రతినిత్యం పాల్గొన్న వారికి సేవ స్ఫూర్తి అవార్డ్స్ అందించటంతో పాటు ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ 2 పాటలను ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. సమావేశంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దుకూరి సాయిబాబు, ప్రధాన కార్యదర్శి వాల బాలకిషన్, దర్శనం రాజు, ఇందూరు శేఖర్,గంగారాం పాల్గొన్నారు.

## సంత్ సేవలాల్ జయంతి ఉత్సవాలు చేయాలి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**మండల కార్యాలయంలో సంత్ సేవలాల్ జయంతి ఉత్సవాలపై డిటిడబ్ల్యుఒ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సేవలాల్ మహారాజ్ జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేయాలని సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, ఎంపీడీఓ గంగోల సంతోష్‌కుమార్, తహసీల్దార్ షబ్బీర్, బంజారా సంఘం అధ్యక్షులు శర్మ, గోపాల్, ఆయా గ్రామాల ఎస్టీ సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## యువ కిశోర బాలురకు లింగ సమానత్వంపై శిక్షణ



**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో యువ కిశోర బాలురకు లింగ సమానత్వంపై శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఆర్ ఎడ్యేకేషన్ ట్రైనర్ అపర్ణ మాట్లాడుతూ.. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆద్వర్యంలో బేటి బచావో.., బేటి పడావో కార్యక్రమంలో భాగంగా లింగ సమానత్వంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. సమాజంలో జరుగుతున్న లింగ వివక్షత అంశాలను వివరించామన్నారు. బాలురు, బాలికల మధ్య సమాన హక్కులు, గౌరవం, పరస్పర అవగాహన గురించి వివరించడంతో పాటు మహిళలు, బాలికలపై వివక్ష, హింసను నివారించడంలో బాలుర పాత్ర ఎంతో ముఖ్యమని తెలియ చేశామన్నారు. అలాగే బాల్య వివాహాలు,బాలలపై దుర్వినియోగం వంటి సామాజిక సమస్యలపై చర్చించి, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో యువత బాధ్యతను గుర్తు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జైపాల్, టీచర్స్, విద్యార్థులు, డిహెచ్ఈడబ్ల్యు సిబ్బంది పుష్ప పాల్గొన్నారు.

## ముగిసిన ఉమామహేశ్వరుని బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో గల ఉమా మహేశ్వర ఆలయంలో మహాశివరాత్రి నుంచి కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ మేరకు గురువారం రథోత్సవ కార్యక్రమం ఆలయ నిర్వహకులు, గ్రామస్తులు కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించగా, శుక్రవారం స్వామి వారికి చక్రతీర్థంలో భాగంగా చక్రస్నానం నిర్వహించి గ్రామ వీధుల్లో పల్లకి సేవ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, శుక్రవారం రాత్రి 12 గంటలకు స్వామి వారి పవళింపు సేవతో బ్రహ్మోత్సవాలు ముగిశాయని ఆలయ ఛైర్మన్ సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎడపల్లి ఎస్సై రమ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరిగె సాయిలు, మాజీ సర్పంచ్‌లు రాంరెడ్డి, సావిత్రి రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ అనిత సాయిలు, మాజీ ఉప సర్పంచ్ మహేష్ గౌడ్, నాయకులు సంజయ్, హన్మంత్ రెడ్డి, రవీందర్ గౌడ్ గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## మెను ప్రకారం భోజనం అందించాలి



**ప్రజాపక్షం/బోధన్ :** విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి, సాలూరా మండల ప్రత్యేక అధికారిణి డి.పద్మ సూచించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా సాలూరా మండల పరిషత్ కార్యాలయంలో అన్ని మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు సాలూరాలోని ఎంజేపీటీబీసిడబ్ల్యుఆర్ఎస్ స్కూల్ (అచ్చంపల్లి) లో సౌకర్యాలను పరిశీలించడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అదేవిధంగా పిహెచ్‌సి కేంద్రాన్ని సైతం అధికారిణి తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ఎంఈవో రాజి మంజూష, ప్రిన్సిపల్ మహేశ్వరి, ఎంజేపీటీ పాఠశాల సాలూరా (అచంపల్లి) ఎంఓ పిహెచ్‌సి రాజ్ కుమార్, ఏపీఎం ఐకెపి సాయిలు, ఐసిడిఎస్ గంగవేణి, ఎఇ విద్యుత్ కల్యాణ్, ఎఇఒ లు రామ్ యాదవ్, ఎఈ మిషన్ భగీరథ రోహిత్, పిఆర్ ఎఈ శివ పాల్గొన్నారు.

## సిఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**ప్రజాపక్షం / రెబ్బెన :** ఖమ్మం జిల్లాలో జరగనున్న సిఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు కుమురం భీం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ బాలురు, బాలికల జట్లను ఎంపిక చేసినట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి తెలిపారు. శనివారం నుంచి ఈ నెల 24 వరకు ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సిఎం కప్ రెండో ఎడిషన్ పోటీలు నిర్వహించనున్నారు. గోలేటి సింగరేణి పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న కోచింగ్ క్యాంపులో అండర్ 19 విభాగంలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ పోటీల కోసం ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ అజ్మీరా బాబురావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవితేజ జట్లనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు ప్రథమ స్థానాన్ని తీసుకురావాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంయుక్త కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ దుర్గం తిరుపతి, కారోబార్ సుధాకర్, నేషనల్ రిఫరీ నరేష్, సీనియర్ క్రీడాకారులు కిషోర్, శ్రీకాంత్, గోపాల్ పాల్గొన్నారు.

## ఆలయంలో దొంగతనం

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని ఆర్ఆర్ఓ కాలనీలో గల ఎల్లమ్మ, పోచమ్మ ఆలయంలో గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయం తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు నగలు, నగదును అపహరించారు. శుక్రవారం తెల్లవారుజామున ఆలయ కమిటీ సభ్యులు గుడికి రావడంతో ఈ విషయం బయటపడింది. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించగా, టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సన్మానం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ అప్పల కావ్య, గణేష్ చక్రవర్తిలకు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ అంబేద్కర్ చౌక్‌లో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద రేలింగ్ (గ్రిల్స్) చమన్ గార్డెన్ అంబేద్కర్ స్మారక్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అంబేద్కర్ విగ్రహం చుట్టుపక్కల ఆటోలు తోపుడు బండ్లు వివిధ వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. అంబేద్కర్ విగ్రహం చుట్టూ అపరిశుభ్రత ఏర్పడుతున్నది.ఈ పార్కింగ్‌ను ఎత్తివేసి ఏప్రిల్ నెల 14న జరగబోయే అంబేద్కర్ జయంతి కంటే ముందుగా ఈ పనులను పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంటోల్ల వెంకటస్వామి,జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు ఈరోల పురుషోత్తం, సలహాదారులు బొడ్డు లక్ష్మణ్, ఎలుమల రాజేశ్వర్, టిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షుడు వెలుమల ప్రభాకర్, దళిత సేన జిల్లా కన్వీనర్ గడ్డం శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామెర్ల రాజన్న, జిల్లా అధ్యక్షుడు డి.రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవత గంగాధర్, కోశాధికారి పులి రమేష్, రావుల గంగన్న, కొంతం వసంత్, అంబకంటి ముత్తన్న, అనంతరావు దుర్గే డి.లక్ష్మణ్, దేవదానం, ఎస్.కె.మొయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాల నిర్వహణ మెరుగుపడాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రభుత్వ రెసిడెన్సియల్ పాఠశాలలు, భవిత కేంద్రాల నిర్వహణ తీరుతెన్నులపై కలెక్టర్ ఇలా త్రిపాఠి మండల ప్రత్యేకాధికారులతో శుక్రవారం సమావేశమై మండలం వారిగా స్పెషల్ ఆఫీసర్లు జరిపిన క్షేత్రస్థాయి సందర్శనలు, ఆయా పాఠశాలల్లో వారు గమనించిన అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఆయా స్కూళ్లలో నెలకొన్న స్థితిగతులు, పెండింగ్ పనులు ఎంఎస్ఓలు సందర్శించిన దృశ్యాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి పరిశీలనలు కొనసాగించాలని కలెక్టర్ ఎంఎస్ఓలను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భవిత కేంద్రాల నిర్వహణ మరింతగా మెరుగుపడాలని, వివిధ దశలలో నిర్మాణాలలో ఉన్న కేంద్రాల పనులను వేగంగా పూర్తి చేయించాలని సూచించారు. మంజూరీలు తెలుపబడిన అన్ని పనులను మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులకు గడువు విధించారు. రెసిడెన్సియల్ స్కూల్స్, వసతిగృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు భోజనం మెనూ ప్రకారం అందుతుందా లేదా అన్నది పరిశీలించాలని, మెనూ పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. కలుషిత ఆహారం వంటివి చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కెజిబివిలు సహా అన్ని బాలికల విద్యాలయాల్లో సిసి టీవీలు కండీషన్‌లో ఉండాలని, అవసరమైన చోట వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, భద్రతకు ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమావేశంలో డిఆర్‌డిఒ సాయగౌడ్, డిఇఒ అశోక్, ఆర్‌సిఒల ఇంజనీరింగ్ విభాగం అధికారులు మండల స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం



**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ పుప్పాల నరేష్ అధ్యక్షతన పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మూడు సంవత్సరాలు ఉన్న పిల్లలకి విటమిన్ ఎ మందులను పంపిణీ చేశారు. సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందించే పోషకాహారాలు, మందులను సకాలంలో పిల్లలకు, మాతృమూర్తులకు తప్పకుండా అందించాలని, పిల్లల విషయంలో తగు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. పోషక విలువలు ఉన్న ఆహారాన్ని పిల్లలకు అందించాలని, దాని వల్ల కలిగే లాభాలను తల్లులకు సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ పంచాయతీ కార్యదర్శి మహిపాల్, ఉప సర్పంచ్ సదానందం గౌడ్, గ్రామ ప్రాథమిక ఆరోగ్య అధికారి శ్రీలేఖ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి బరిలో యువనాయకుడు కూటికెల వెంకటస్వామి



**ప్రజాపక్షం / కెరమెరి/ ఆసిఫాబాద్ :** కెరమెరి మండల కేంద్రం ఎంపిటిసి స్థానం నుండి ఎన్నికల బరిలో నిలిచేందుకు యువ నాయకుడు కూటికెల వెంకటస్వామి తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. సామాజిక అంశాలపై అవగాహన కలిగిన నాయకుడిగా ఆయన మండల రాజకీయాల్లో చురుకైన కదలికలు కొనసాగిస్తున్నారు. ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన ఆయన స్థానికంగా ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ముఖ్యంగా గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు సామాన్య ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన ముందుంటున్నారు. వెంకటస్వామికి 2009 నుండి 2025 వరకు వివిధ పత్రికల్లో పాత్రికేయుడిగా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉంది. ఈ పదిహేడేళ్ల కాలంలో సామాజిక సమస్యలు, పేదల జీవన స్థితిగతులు, గ్రామీణ ప్రాంతాల్లో పాలనలోని లోపాలపై ఆయనకు లోతైన అవగాహన ఏర్పడింది. ప్రజల కష్టాలను స్వయంగా చూసిన ఆయన, ప్రజా ప్రతినిధిగా మారి నేరుగా సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నారు. పత్రికా రంగ అనుభవం ఆయన రాజకీయ ప్రయాణానికి బలమైన పునాదిగా మారుతుందని విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ఆయన వేస్తున్న అడుగులు మండల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఏ పార్టీ మద్దతు ఉన్నా లేకపోయినా, స్వతంత్ర అభ్యర్థిగానైనా బరిలో నిలిచి ప్రజా సేవ చేయాలనే కృత నిశ్చయంతో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. యువత, కార్మిక వర్గాలు, సామాన్య కుటుంబాలతో ఉన్న సాన్నిహిత్యం ఆయనకు ప్రధాన బలంగా మారనుంది. ప్రజల పక్షాన నిలబడే కొత్త నాయకత్వం కోసం ఎదురుచూస్తున్న వర్గాలు ఇప్పుడు కూటికెల వెంకటస్వామి వైపు ఆసక్తిగా చూస్తున్నాయి. మండల రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఆయన పోటీ ప్రధాన కారణం కావచ్చని భావిస్తున్నారు.

## దోమల నివారణకు చర్యలు తీసుకోవాలంటూ వినతి



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మున్సిపల్‌లోని వార్డుల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు బిఆర్ఎస్ కౌన్సిలర్లు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని డ్రైనేజీల్లో మురికి పేరుకుపోవటంతో దోమల బెడద ఎక్కువైందన్నారు. దోమల వ్యాప్తి విపరీతం కావటంతో ప్రజలు డెంగ్యూ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ మిషన్ ద్వారా పొగ, బ్లీచింగ్ పౌడర్ చల్లుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్‌కు కౌన్సిలర్లు నర్సయ్య, బాలలక్ష్మీ, అనుపమ వినతి అందజేశారు.

## ధ్వజస్తంభం ప్రతిష్టాపన మహోత్సవం



**ప్రజాపక్షం/బోధన్ :** సాలూర మండలంలోని హున్స గ్రామంలో సోమేశ్వర మందిర ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్ రెడ్డి పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మేడపాటి ప్రకాష్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ కూరెళ్ల శ్రీధర్, సాలూరా మండల అధ్యక్షులు గంగాధర్, బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కుర్నాపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో కన్నుల పండువగా కొనసాగుతోంది. మూడు రోజుల పాటు కొనసాగిన వివిధ కార్యక్రమాల అనంతరం ఆదివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కొనసాగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం అమ్మవారి విగ్రహాన్ని, విగ్రహాలను గ్రామంలోని పుర వీధుల గుండా ఊరేగించి ఆలయ ఆవరణలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. నూతన ఆలయం వద్ద గణపతి పూజతో ఆరంభమైన కార్యక్రమం పుణ్యవచనము, ధ్వజారోహణము, అగ్ని ప్రతిష్ట, అమ్మవారి విగ్రహ జలాదివాసము, పారాయణము వంటి తదితర కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా పలువురు వేద పండితులు మాట్లాడుతూ.. ఈ నెల 22న ఆదివారం ఉదయం రేణుక ఎల్లమ్మ అమ్మవారి, జమదగ్ని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పరిగె సాయిలు, మాజీ సర్పంచ్ సావిత్రి రవీందర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మహేష్ గౌడ్, నాయకులు అజయ్, గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ గేములతో ఆరోగ్యానికి దెబ్బ

**ప్రజాపక్షం / లక్షెట్టిపేట :** శారీరక ధృడత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని సిఎస్ఐ చర్చి ఫాదర్ రెవరెండ్ డేవిడ్ పాల్ అన్నారు. శుక్రవారం లక్షెట్టిపేట పట్టణంలోని సిఎస్ఐ క్రీడా ప్రాంగణంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పిల్లలు సెల్‌ఫోన్లలో ఆన్లైన్ గేములకు బానిసలై అనారోగ్యపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**ప్రజాపక్షం / పెంచికలపేట :** పెంచికల్‌పేట మండలంలోని బొంబాయిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. వేద పండితులు బాచంపల్లి కమలాకర్ శర్మ ఆధ్వర్యంలో మంత్రోచ్ఛారణల మధ్య యాగాలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిర్పూర్ మాజీ ఎంఎల్‌ఎ కోనేరు కోనప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ కమిటీ సభ్యులు కోనప్పను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన కమిటీ సభ్యులను, గ్రామ పెద్దలను ఆయన అభినందించారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

## ఆవు మాతృత్వం.. మేకపిల్లకు పాలు



**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌టి మండలంలోని ఇటుకలపాడు గ్రామంలో అరుదైన మాతృత్వ ఘట్టం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కోట్రంగి మహేష్‌కు చెందిన ఆవు చూపిన కరుణ, మమకారం స్థానికులను భావోద్వేగానికి గురిచేసింది. ఆ తల్లి ఆవు తన దూడను కోల్పోయి ఆవేదనలో ఉండగా, అదే సమయంలో తల్లి లేక ఆకలితో అల్లాడుతున్న మేకపిల్లను చూసి చలించిపోయింది. జాతి తేడా చూడకుండా ఆ మేకపిల్లను దగ్గరకు తీసుకుని పాలిచ్చి తల్లిగా మారింది. ఈ దృశ్యాన్ని చూసిన గ్రామస్థులు ఆశ్చర్యంతో పాటు ఆనందం వ్యక్తం చేశారు. మూగజీవుల్లో దాగి ఉన్న మాతృత్వం మనుషులకు సైతం పాఠం చెబుతోందని, ప్రేమకు హద్దులు లేవని ఈ సంఘటన నిరూపించిందని గ్రామ పెద్దలు కొనియాడారు. ప్రస్తుతం ఈ విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఆవు, మేకపిల్ల మధ్య ఉన్న అనుబంధాన్ని చూసేందుకు స్థానికులు ఆసక్తి చూపుతున్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని 31వ వార్డు మొహమ్మద్ ఖాసిం బస్తీ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ బండారి స్రవంతి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, పిల్లలకు కోడిగుడ్లు, బాలమృతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సహాయకురాలు సునీత, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో సమూల మార్పులే లక్ష్యం

### విద్యాధరి స్కూల్ డైరెక్టర్ పెద్దపెల్లి కిషన్ రావు




**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో గల సిటీ మాంటిస్సోరి స్కూల్‌లో నిర్వహించిన హాయ్ పాత్ కార్యక్రమం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు వేదికగా నిలిచిందని సిర్పూర్ కాగజ్‌నగర్ విద్యాధరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ పెద్దపెల్లి కిషన్ రావు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ స్థాయి సదస్సుకు ఆయన హాజరై తన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చురుకైన, పరివర్తనాత్మక మరియు సమగ్ర అభ్యాసంపై కార్యక్రమం దృష్టి సారించిందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, విమర్శనాత్మక ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా శిక్షణ సాగిందని వివరించారు. భారతదేశ జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా సాంప్రదాయ బట్టీ విధానం నుండి ఆచరణాత్మక బోధన వైపు మళ్లడం అత్యంత ఆవశ్యకమని సదస్సులో పాల్గొన్న గెటి డైరెక్టర్ డాక్టర్ సునీతా గాంధీ స్పష్టం చేసినట్లు కిషన్ రావు తెలిపారు. వాస్తవ ప్రపంచ అనువర్తనానికి ప్రాధాన్యం ఇస్తూ వినూత్న బోధనా పద్ధతులను అవలంబించడం వల్ల విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. హాయ్ పాత్ వంటి చొరవలు పాఠశాలలను ఆధునీకరించడానికి ప్రేరణనిస్తాయని, ఈ నూతన ఆలోచనలను తమ పాఠశాల పాఠ్యాంశాల్లో చేర్చడానికి మార్గాలను అన్వేషిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# క్రీడల్లో మంచిర్యాల విద్యార్థుల ప్రభంజనం

### మందమర్రి జనరల్ మేనేజర్ రాధాకృష్ణ



**ప్రజాపక్షం / మందమర్రి :** శ్రీ చైతన్య పాఠశాలల వ్యవస్థాపకులు డాక్టర్ బిఎస్ రావు మెమోరియల్ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ మందమర్రిలోని సింగరేణి మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో మంచిర్యాల జోన్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. మంచిర్యాల, పెద్దపల్లి, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన శ్రీ చైతన్య పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మంచిర్యాల 1 పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్ మాట్లాడుతూ బాలురు, బాలికల విభాగాల్లో తమ విద్యార్థులు ఛాంపియన్‌షిప్‌తో పాటు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నాగేశ్వరరావు, జోనల్ పిఇటి రాజేందర్, పిఇటిలు కుమార్, లక్ష్మణ్, రాజు, రేషి, విలాన్, ఏజిఎం రాజు, అరవింద రెడ్డి, నాగరాజు రావు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రతినిధులు మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య, డిఎం గుణశిఖర్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# సింగరేణి కార్మికుల మహాసభకు ఐఎన్‌టియుసి సన్నద్ధం

### ఐఎన్‌టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** ఈ నెల 22న ఆదివారం నస్పూర్ లోని వెంకటేశ్వర దేవాలయం ప్రాంగణంలో నిర్వహించబోయే సింగరేణి కార్మికుల మహాసభను విజయవంతం చేయాలని ఐఎన్‌టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు కోరారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో యూనియన్ నాయకులతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సమస్యలు, కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వంటి నల్ల చట్టాలపై కార్మికులకు అవగాహన కల్పించడమే ఈ సభ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్మిక హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సింగరేణి భవిష్యత్తు కోసం ఐఎన్‌టియుసి నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. యూనియన్ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ అధ్యక్షతన జరిగే ఈ మహాసభకు జాతీయ అధ్యక్షులు జి. సంజీవరెడ్డి, ఎంఎల్‌ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సొంతింటి పథకం, అలవెన్సులపై ఆదాయపు పన్ను రద్దు, కార్పొరేట్ మెడికల్ బోర్డు పునరుద్ధరణ వంటి 15 ముఖ్యమైన డిమాండ్ల అమలుపై ఎంఎల్‌ఎ ఈ సభలో సమగ్రంగా వివరించనున్నారని పేర్కొన్నారు. కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో యూనియన్ నాయకులు భీమ్రావు, గరిగ స్వామి, తిరుపతి రాజు, జీవన్ జోయల్, ల్యాగల శ్రీనివాస్, ఏనుగు రవీందర్ రెడ్డి, పేరం రమేష్, మల్లారెడ్డి, గోపాల్ రెడ్డి, కలవేన శ్యామ్, భీమ్ రవి పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు



**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణం బాబుక్యాంపు బస్తీకి చెందిన విశ్రాంత సింగరేణి ఉద్యోగి బింగి అశోక్ కుమార్ (63) మరణానంతరం నేత్రదానం చేసి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు. గురువారం రాత్రి ఆయన కన్నుమూయగా, కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా నేత్రదానానికి ముందుకు వచ్చారు. సదశయా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగమూర్తి సహకారంతో ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంక్ సిబ్బంది ప్రదీప్ నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ వ్యక్తి మరణించిన ఎనిమిది గంటలలోపు నేత్రాలను సేకరించవచ్చని తెలిపారు. నేత్రదానం ద్వారా అంధులకు చూపు ప్రసాదించవచ్చని, ప్రతి ఒక్కరూ ఈ దిశగా అవగాహన పెంచుకోవాలని కోరారు. అనంతరం ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంక్ తరపున నేత్రదాన ధృవీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీలి కృష్ణ, సామాజిక కార్యకర్త గజేల్లి మోహన్, జనహిత సేవా సమితి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల మధు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఓపెన్ పదో తరగతి విద్యార్థులకు స్వీయ మూల్యాంకన పరీక్ష

**ప్రజాపక్షం / కౌటాల :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల కోసం ఈ నెల 22న ఆదివారం ఆన్‌లైన్‌లో స్వీయ మూల్యాంకన పరీక్ష నిర్వహించనున్నారు. ఈ బేస్‌లైన్ టెస్ట్ ద్వారా విద్యార్థులు తమ సిద్ధత స్థాయిని స్వయంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. పరీక్షలో పాల్గొనే అభ్యాసకులు తమ స్మార్ట్ ఫోన్లకు వచ్చే గూగుల్ లింక్‌ను ఓపెన్ చేసి, లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. ఇందులో విద్యార్థి పేరు, కేంద్రం పేరు, నంబర్, మండలం, జిల్లా, మొబైల్ సంఖ్య వంటి వివరాలను నమోదు చేసి పరీక్ష పూర్తి చేయాలి. ఈ పరీక్షా విధానంపై అవగాహన కల్పించేందుకు శనివారం గుండాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధ్యయన కేంద్రం హెడ్ మాస్టర్ గౌడమ్ నానాజీ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యాసకులందరూ ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. సందేహాల నివృత్తి కోసం 9849823929, 9494029826 నంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.

## యువత విద్య, ఉపాధి రంగాల్లోనూ ముందుండాలి

### మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



**ప్రజాపక్షం / పెంచికలపేట :** యువత క్రీడలతో పాటు విద్య, ఉపాధి వంటి రంగాల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాజీ ఎంఎల్‌ఎ కోనేరు కోనప్ప ఆకాంక్షించారు. పెంచికలపేట మండలంలోని గొండ్లపేట గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల యువతలో ఐక్యత, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో గుంట్లపేట జట్టు ప్రథమ బహుమతిగా 15 వేల రూపాయలు, ట్రోఫీని గెలుచుకోగా, తలాయి జట్టు ద్వితీయ బహుమతిగా 10 వేల రూపాయలు, ట్రోఫీని కైవసం చేసుకుంది. అనంతరం శ్రీ క్షేత్ర చిట్ ఫండ్ డైరెక్టర్ అంజయ్యను గ్రామ సర్పంచ్ పోషన్న, నాయకులు బండన్న శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ క్షేత్ర చిట్ ఫండ్ డైరెక్టర్ ఎంబడి అంజయ్య, బండి మల్లేష్, మహేష్, కౌన్సిలర్ భైరిశెట్టి రవి, సర్పంచ్‌లు దుర్గం పోషన్న, చౌదరి శ్రీనివాస్, జాజిమొగ్గ శ్రీనివాస్, నాయకులు చౌదరి బండన్న, షేక్ బాబు, సయ్యద్ సాజీత్, వెంకన్న, మారయ్య, వెంకటాచలం, రాకేష్ పాల్గొన్నారు.

## దోమల రహిత పట్టణమే లక్ష్యం

### మున్సిపల్ చైర్‌పర్సన్ షాహీన్ సుల్తానా

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణాన్ని పరిశుభ్రంగా, దోమల రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి వార్డులో డ్రై డే–ఫ్రైడే కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ షాహీన్ సుల్తానా తెలిపారు. మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో శానిటేషన్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, అధికారులతో కలిసి రోడ్లు, డ్రైన్లు, చెత్త కుండీలను పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కూలర్లు, పూల కుండీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. గృహాల నుంచి వచ్చే చెత్తను మున్సిపల్ సిబ్బందికి విడివిడిగా అందించాలని కోరారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక ప్రచారం నిర్వహించి, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, గ్లాసుల వాడకాన్ని పూర్తిగా నిలిపివేయాలని హెచ్చరించారు. పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధిస్తామని తెలిపారు. వార్డుల్లోని స్థానిక సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి: కలెక్టర్



ప్రజాపక్షం/హనుమకొండ: డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు గృహ నిర్మాణ, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హంటర్ రోడ్డు న్యూశాయంపేట, హనుమకొండ అంబేద్కర్ నగర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బ్లాక్ లుగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కలెక్టర్ పరిశీలించి తాగునీరు, విద్యుత్, సీసీ రోడ్లు, నీటి సంపులు, వాటర్ ట్యాంకులు, డ్రైనేజీలు, తదితర మౌలిక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యూ శాయంపేటలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి వాటర్ సప్లై, ట్యాంకులు ఉన్నాయా అని, ట్రయల్ రన్ చేశారా అని అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ అంబేద్కర్ నగర్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిల్డింగ్ పై ఉన్న వాటర్ ట్యాంక్ ను కలెక్టర్ పరిశీలించి నీటి సమస్యను వారిని అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంకు సంబంధించిన పైప్ లైన్ కు ఆన్ ఆఫ్ పెట్టించాలని ఇండ్లవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అక్కడే ఉన్న ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులను సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి ఇండ్ల నివాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇళ్ల సముదాయంలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిడబ్ల్యూఎంసి కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు రాజు, రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘ భవన నిర్మాణ శంకుస్థాపన

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని తరాలపల్లి గ్రామంలో పోచమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణం భూమి పూజ మరియు ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమాలు ఘనంగా ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరై పూజాది కార్యక్రమాలు నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐఏఎస్ అధికారి కేఆర్ నాగరాజును అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి మరియు సామాజిక వర్గాల కోసం సమూహ భవనాల నిర్మాణం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తురక కాశ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ పథకం

ప్రజాపక్షం/ఆత్మకూరు : తురక కాశ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ పథకం తీసుకుని వచ్చినందున తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తురక కాశ బండ కొట్టే కార్మికులు, అత్యంత వెనుకబడిన కులాల్లో ఒకటైన ఈ సామాజిక వర్గాన్ని గుర్తించి మైనార్టీ శాఖ బడ్జెట్లో ప్రత్యేక సంక్షేమ పథకం ఏర్పాటు చేసినందుకు సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం ద్వారా తురక కాశ కార్మికుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందుతుంది. వారి జీవనోపాధికి పనిముట్లు, జెనరేటర్లు మంజూరు చేస్తూ తురక కాశ పేరుతో ప్రత్యేకంగా రూపొందించారు. రాష్ట్రంలో లక్షలాది మంది ఉన్న ఈ కార్మికుల ఉపాధికి ఇది మంచి మద్దతుగా ఉంటుందని సయ్యద్ వలి హర్షం వ్యక్తం చేశారు.గత తొమ్మిది సంవత్సరాలుగా సంఘం రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి బలోపేతం చేసి మునుపటి పాలకులకు ప్రత్యేక పథకం కోరి విన్నవించినా విస్మరించారని, కానీ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం తమ హక్కులను గుర్తించి చేర్చినందుకు సంతోషం చెప్పారు. మైనార్టీ శాఖ మంత్రి ఎండి అజారుద్దీన్ లకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తురక కాశ సోదరులు ఈ పథకాన్ని పొందడానికి అర్హులైన వారంతా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని వలి కోరారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామంలోని మహ్మద్ అబ్బాస్ అలీ మృతిచెందగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు చింత పూర్ణచందర్, యాకయ్య ఇటీవల మృతిచెందగా, వారితోపాటు పలు కుటుంబాలను ఆమె పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ బాబు, నాయకులు ధర్మారెడ్డి, నాగరాజు, రహూల్, ఉమేష్, పల్లయ్య, జాకీర్, భాస్కర్, తదితరులున్నారు.

## కన్నారం గ్రామపంచాయితీ ఎటువైపో ?

ప్రజాపక్షం/వేలేరు:పరిపాలన సౌలభ్యంకోసం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం నూతన జిల్లాలు,నూతన మండలాలతోపాటుగా నూతన గ్రామపంచాయితీలను ఏ ర్పాటు చేయడంలో భాగంగా భీమదేవపల్లిలోని క న్నారం,ఎర్రబెల్లి గ్రామపంచాయితీలను కలుపుకొని 14 గ్రామాలతో వేలేరును నూతన మండలంగా ఏర్పాటు చే యగా ఈ14గ్రామాలతో వేలేరు అతితక్కువ సమయంలోనే అభివృద్ధి చెందుతున్న మండలంగా పేరుగాంచుతున్నప్పటికీ కన్నారం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం ,వేలేరు నుండి కన్నారంకు ప్రయాణీకుల రవాణాసౌకర్యంకోసం హనుమకొండ నుండి వేలేరు,పీచర మీదుగా కన్నారం వరకు బస్ సౌకర్యం కల్పించినప్పటికీ రోడ్లు సక్రమంగా లేకపోవడంతో బస్ రవాణాను నిలిపివేయడం జరుగగా స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్ఏ గతంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని స ం బంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీచేశారని గ్రామస్తులు తెలుపుతున్నప్పటికీ ఇప్పటివరకుఅదే గ్రామానికి చెందిన కొ ంత మంది రాజకీయ నాయకుల స్వార్థం కోసం ఇప్పుడిప్పు డే అభివృద్ధి చెందున్న కన్నారం గ్రామాన్ని మళ్లీ అక్కన్నపే ట మండలంలో కలుపాలంటూ చేసిన విజ్ఞాపనలతో గ్రామ పంచాయితీని అక్కన్నపేట మండలానికి కలుపగా రెవెన్యూ,పోలీస్ శాఖలు వేలేరు మండలంలో ఉండటం వలన గ్రామపంచాయితీ పనులకు అక్కన్నపేట మండలానికి వెళ్లడం ,రెవెన్యూ,పోలీస్ పనులకు వేలేరుకు వెళ్లడం వలన అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతోందని కన్నారం గ్రామస్తులు తెలుపుతున్నప్పటికీ మాగ్రామం ఎటువైపు ఉందోనన్న సందిగ్దంలో కొట్టుమిట్టాడుతున్న గ్రామస్తులకు సమస్య ఎన్నడు పరిష్కారమైతదోనని ఎదురుచూపులతో కాలం వెల్లదీస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో సత్తా చూపిన వరంగల్ స్పెషల్ పార్టీ పోలీసులు

ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : నాల్గవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ స్పెషల్ పార్టీ పోలీసులు సత్తా చాటారు. వరంగల్ సైబరాబాద్ కమిషనరేట్ లో ప్రారంభమైన తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ పోటీల్లో, క్రీడాల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడా పతకాలు బాక్సింగ్ విభాగంలో 1సిల్వర్ 6 కాస్యం లు గెలుచుకున్నారు. బహుమతులు గెలుచుకున్న వారిలో తమిళ్ ఆనంద్ హెడ్ కానిస్టేబుల్,శోభ రాణి ఎ.ఎస్.ఐ,హనుమకొండ అజయ్కుమార్, బొక్క దేవప్రసాద్,మహేందర్ యాదవ్,హరీష్ కుమార్, సాయి కుమార్ లు,మెడల్స్ ని గెలుచుకున్నారు. పోలీసులు శాంతి భద్రతల్లోనే కాదు క్రీడల్లో కూడా రాణించగలరని, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి శాఖపరమైన గుర్తింపు వుంటుందని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో, అడిషనల్ డీసీపీ వేముల ఏసీపీ నాగయ్య, శ్రీనివాస్, ఆర్ ఐ. సింహాచలం శ్రీనివాస్,ఆర్ ఎస్,ఐ రవి, ఆర్,ఎస్.ఐ శరత్ కుమార్, బహుమతుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆకేరు వాగుపై చెక్ డ్యామ్ పనుల పరిశీలన

### వర్ధన్నపేటఎమ్మెల్యే నాగరాజు



ప్రజాపక్షం/వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆకేరు వాగుపై రూ. 65 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐఏఎస్ అధికారి కేఆర్ నాగరాజు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.వర్ధన్నపేట పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో భూగర్భ జలమట్టాలను పెంచడం, రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఆకేరు వాగుపై నిర్మిస్తున్న ఈ చెక్ డ్యామ్ వల్ల వందలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు, వేసవికాలంలో పశువులకు తాగునీటి కొరత తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో ఆకేరు వాగు అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించిన ఆయన, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాగు పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే రూ. 65 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, నియోజకవర్గంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నీటిపారుదల శాఖ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో గ్రామ సభ కీలకం

ప్రజాపక్షం/దేవరుప్పుల: గ్రామాభివృద్ధిలో గ్రామ సభ కీలకమని కామారెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి అన్నారు. శుక్రవారం మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామంలో గ్రామ పంచాయితి కార్యాలయం వద్ద సర్పంచ్ చింత రవి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, విద్యుత్, మౌలిక సదుపాయాల కల్పనలో గ్రామ పాలకవర్గం ముందు ఉంటుందన్నారు. అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయులు మారెపెల్లి శంకరయ్య జ్ఞాపకార్థం గ్రామ పంచాయితి కార్యాలయానికి శంకరయ్య కుటుంబ సభ్యులు సౌండ్ సిస్టమ్ మైక్ సెట్ బహుకరించడం జరిగింది. పంచాయితి కార్యదర్శి అంజలి, ఎఇ నర్సయ్య, ఎఇఓసాగర్, అధికారులు, ఉప సర్పంచ్ భాస్కర్, వార్డు సభ్యులు గిరి యాదవ్, నర్సమ్మ, లక్ష్మి , నగేష్, హరీష్, అశోక్, పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ సమష్టి బాధ్యత

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కంచర్ల వందన గౌడ్



ప్రజాపక్షం/హనుమకొండ : తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి కంచర్ల వందన గౌడ్ గారు బాలల హక్కుల పరిరక్షణ అనేది సమాజంలోని ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని, ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో, నిరంతర కృషి చేయాలని పేర్కొన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా కమిషన్ బృందం శుక్రవారం హనుమకొండకు చేరుకుని, మూడు బృందాలుగా విభజించి జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో బాలల సంక్షేమం, రక్షణ చర్యల అమలు తీరును పరిశీలించింది.హనుమకొండ శ్రీనివాస నగర్‌లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, □లింతలు హోమ్ రేషన్ పొందుతున్న పిల్లలు, ప్రీస్కూల్ విద్యార్థులకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రీస్కూల్ కార్యకలాపాలను పరిశీలించి, పిల్లలతో ముచ్చటించారు. అక్షయపాత్ర పథకం ద్వారా అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించి నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.అనంతరం మల్లికాంబ మనోవికాస కేంద్రం (బౌద్ధిక వికలాంగుల సంరక్షణ కేంద్రం)ను సందర్శించి మేధో వికలాంగత, కలిగిన బాలబాలికల సంరక్షణ, పునరావాసం, ప్రత్యేక విద్యా విధానాల అమలు తీరును పరిశీలించారు. ప్రత్యేక విద్యా బోధకులు, థెరపిస్టులు అందిస్తున్న సేవలను సమీక్షించి, వ్యక్తిగత అభివృద్ధి ప్రణాళికలు, థెరపీ సెషన్లు, జీవన నైపుణ్యాల శిక్షణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల సామర్థ్యాలను అభివృద్ధి పరచేందుకు సంస్థ చేస్తున్న కృషిని అభినందిస్తూ, వారి హక్కులు, గౌరవం, సమగ్ర అభివృద్ధి పరిరక్షణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు.కంచరకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాలురకు మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు విద్యార్థులు తెలియజేయగా, అక్కడే ఉన్న జిల్లా విద్యాధికారి గిరిరాజు గౌడ్ తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఇటీవల జరిగిన ఘటన నేపథ్యంలో మడికొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి బాలికలతో మాట్లాడారు. సమస్యలకు దారి తీసిన పరిస్థితులను సమగ్రంగా తెలుసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని యాక్టింగ్ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు ప్రారంభించామని తెలిపారు. మడికొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన ప్రధాన ఎజెండా కమిషన్ పర్యటించిందని అన్నారు. వందన గౌడ్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు, బాలల సంరక్షణ సంస్థల్లో సురక్షిత, బాలహిత, సమగ్ర వాతావరణం నెలకొల్పేందుకు కమిషన్ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.సందర్శనలో భాగంగా హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య తో కలిసి నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణ గురించి, కాంప్రహెన్సివ్ లాక్టేషన్ మేనేజ్మెంట్ సెంటర్ (సిఎల్ఎంసి) సేవలను అడిగి తెలుసుకొన్నారు.కాగా కమిషన్ సభ్యుల వెంట జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ, డెమో అశోక్ రెడ్డి, ఇంచార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్వో రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు